www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
25 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



## ఓటు వేసి గెలిపిస్తే రుణపడి ఉంటాను

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్

2



### భూకబ్జాకు గురైన స్థలాలను పేదలకు పంచుతాం

అధికార బీఆర్ఎస్ పార్టీ హయాంలో కబ్జాలకు గురైన భూములను ఇల్లు లేని పేద ప్రజలకు పంచుతామని బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ స్పష్టం చేశారు

2



# లాస్యనందితకు టీఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

మతతత్వ పార్టీ బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపు.... నో కాంగ్రెస్, నో బీజేపీ.. ఓన్లీ బీఆర్ఎస్

**సికింద్రాబాద్,విశాలభారతి:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు అన్నివర్గాల నుంచి మద్దతు లభిస్తుంది.ఇప్పటికే మైనార్టీలు బీఆర్ఎస్ కు జై కొత్తగా..తాజాగా తెలంగాణ ఎంఆర్పీఎస్ కూడా లాస్యనందిత కు సంపూర్ణ మద్దతు తెలిపింది.వర్గీకరణ పేరుతో ఎస్సీలను మోసం చేస్తున్న బిజెపిని ఎండగట్టాలని సందర్భంగా ఇటుక రాజు ప్రజలకు పిలుపునిచ్చారు. కంటోన్మెంట్ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన బిజెపిపై విమర్శనస్త్రాలు సందించారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో కాలయాపన చేస్తున్న మోదీసర్కారుకు మందక్రిష్ణ మాదిగ మద్దతు తెలుపడం పై ఇటుక రాజు మాదిగ తీవ్రంగా మండిపడ్డారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితుల పై అత్యాచారాలు జరుగు తున్నాయని ..మిగతా |2| లో



### కేసీఆర్ ఫామ్ హౌస్ పాలనను గద్దెదింపాలి

**సినీనటి కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ విజయశాంతి**

విశాలభారతి,హైదరాబాద్: నాలుగున్నర లక్షల జీతం తీసుకుంటూ ఫామ్ హౌస్ కి పరిమితమైన సీఎం కేసీఆర్ ను రానున్న ఎన్నికల్లో గద్దెదింపాలని సినీనటి కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ విజయశాంతి ప్రజలకు పిలుపునిచ్చారు.సికింద్రాబాద్, కంటోన్మెంటు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె పలు ప్రాంతాల్లో రోడ్ షో నిర్వహించారు. రెండుసార్లు తెలంగాణ సెంటిమెంటుతో సీఎం అయిన కేసీఆర్ మూడవసారి కూడా అవకాశం ఇవ్వాలని కోరడం హాస్యాస్పదమని ఎద్దేవ చేశారు. ప్రజల చిరకాల స్వప్నమైన రాష్ట్రాన్ని ఇచ్చిన ..మిగతా |2| లో



### 'మార్పు రావాలి... కాంగ్రెస్ రావాలి'

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజున తుర్కయంజాల్‌లో రోడ్ షో ఉంటుందని తెలిపారు.

2



## కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం

- శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సిఐ కాలనీ, మయూరి నగర్ కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని డివిజన్ పరిధిలోని కాలనీ వాసులను కోరారు. కాలనీలలో శుక్రవారం ఇంటింటి ప్రచారంలో ప్రజలనుంచి మంచి స్పందన ఉందని ..మిగతా |2| లో



## జీఎంఆర్ ఇలాఖాలో దుమ్ములేపిన ఎన్ఎంఆర్

- పటాన్ చెరు పట్టణంలో హోరెత్తిన బీఎస్పీ ప్రచారం
- నీలిరంగు పార్టీ అభ్యర్థి నీలంకు ప్రజలు బ్రహ్మరథం
- జై 'నీలం మదన్న' నినాదంతో దద్దరిల్లిన పటాన్ చెరు పట్టణం
- పదేండ్లలో ఇదేనా పటాన్ చెరులో అభివృద్ధి

2



### బిఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసం

- కాంగ్రెస్ గెలిస్తే దళారుల రాజ్యం.
- కాంగ్రెస్ ను నమ్మితే కరెంటు వాతలే
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

3





# భూకబ్జాకు గురైన స్థలాలను పేదలకు పంచుతాం

**కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** అధికార బీఆర్ఎస్ పార్టీ హయాంలో కబ్జాలకు గురైన భూములను ఇల్లు లేని పేద ప్రజలకు పంచుతామని బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ స్పష్టం చేశారు. బీజేపీ ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజలు విచ్చేసి, కూన శ్రీశైలం గౌడ్ కి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన కబ్జా స్థలాలను స్వాధీన పరుచుకొని, ఆ స్థలాలను పేదలకు పంచుతానని అన్నారు.

కుత్బుల్లాపూర్ లో టిఆర్ఎస్ స్నేహితుల కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని తనను గెలిపిస్తే వాళ్ళ సంగతి తేలుస్తానని ఆయన హెచ్చరించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో మూడు కోట్ల ఇల్లు కట్టించిందని తెలంగాణకు రెండు లక్షల 40 వేల ఇల్లు మంజూరు చేసిందని అన్నారు. కానీ ఈ కెసిఆర్ ప్రభుత్వం ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా పేదలకు పంచకుండా ఆ నిధులను కాలేశ్వరం కు దారి మళ్లించిందని అన్నారు. పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్ల పట్టాలు ఇప్పిస్తామని, నిరుద్యోగులకు అండగా ఉంటామని అన్నారు. జగద్గిరిగుట్టకు బస్ డిపో తో పాటు జూనియర్ కాలేజ్ బస్తీ దావఖానలను తీసుకొస్తానని, బస్తీలలో మౌలిక సౌకర్యాలు కల్పన కృషి చేస్తానని బిజెపి అభ్యర్థి శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెకె శేఖర్ యాదవ్ డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి, నాయకులు మేకల సురేష్ రెడ్డి, అర్కల సుధా, మహేందర్, నరేష్ గౌడ్, వసుంధర, గండి రాజు యాదవ్, సిద్ధిరాంరెడ్డి, మధు, అరుణారెడ్డి, అరుణ్, శ్రవణ్, రాజమణి, గీత, పరశురామ్, ముప్పిడి రవి, స్థానిక బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

# లాస్యనందితకు టీఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

- **మతతత్వ పార్టీ బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపు....**
- **నో కాంగ్రెస్, నో బీజేపీ.. ఓన్లీ బీఆర్ఎస్**



**సికింద్రాబాద్,విశాలభారతి:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు అన్నివర్గాల నుంచి మద్దతు లభిస్తుంది.ఇప్పటికే మైనార్టీలు బీఆర్ఎస్ కు జై కొత్తగా..తాజాగా తెలంగాణ ఎంఆర్పీఎస్ కూడా లాస్యనందిత కు సంపూర్ణ మద్దతు తెలిపింది.వర్గీకరణ పేరుతో ఎస్సీలను మోసం చేస్తున్న బిజెపిని ఎండగట్టాలని సందర్భంగా ఇటుక రాజు ప్రజలకు పిలుపునిచ్చారు. కంటోన్మెంట్ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన బిజెపిపై విమర్శనస్త్రాలు సందించారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో కాలయాపన చేస్తున్న మోదీసర్కారుకు మందక్రిష్ణ మాదిగ మద్దతు తెలుపడం పై ఇటుక రాజు మాదిగ తీవ్రంగా మండిపడ్డారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితుల పై అత్యాచారాలు జరుగు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులతో పాటు క్రిస్టియన్లు,మైనార్టీల పై కక్ష గట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మందక్రిష్ణ కుమ్మక్కై.. దళితులకు తీరని ద్రోహం చేస్తున్నారని దుయ్యబట్టారు. మతతత్వ పార్టీ అయిన బీజేపీతో దళితులకు ఒరిగిందేమి లేదని..కాంగ్రెస్ పట్టించుకోలేది వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.. దివంగత ఎమ్మెల్యే సాయన్న మచ్చలేని నాయకుడని. అలాంటి నాయకుడి కూతురైన లాస్యనందితకు అండగా ఉంటామన్నారు.లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని, దళితులకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని,వారి అభ్యున్నతికి కేసీఆర్ క్రుషి చేస్తున్నారని కొనియాడారు. సంక్షేమ పథకాలతో పాటు దళితబంధు లాంటి గొప్ప పథకాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు. అందుకే మాదిగలు, మాదిగ ఉప కులాలన్నీ బీఆర్ఎస్ వెంటే ఉంటాయని స్పష్టం చేశారు. టీఎంహెచ్ద్ రాష్ట్ర నాయకులు ఎల్. పెద్దరాజు, శివకుమార్, తరుణ్, ఇటుక గోపి, రామారావు, జాన్సన్, ధీరజ్, గిరి, వెంకట్, శ్రీనివాస్, జాన్, శివకుమార్, నాగేశ్, వినోద్ పాల్గొన్నారు.

**"వికాస్ మంచ్"మద్దతు లాస్య నందితకే**

కంటోన్మెంట్ వికాస్ మంచ్ మద్దతు గులాబీ పార్టీ అభ్యర్థి లాస్యనందిత కు మద్దతు ప్రకటించారు.కంటోన్మెంట్ విలీనం కోసం బీఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన్నట్లు సభ్యులు స్పష్టం చేశారు.బీఆర్ఎస్ ను గెలిపించి,విలీనాన్ని సాధిద్దామంటూ దీమా వ్యక్తం చేశారు.లాస్య గెలుపు తో దివంగత ఎమ్మెల్యే సాయన్నకు ఇచ్చే నిజమైన నివాళి అని వికాస్ మంచ్ సభ్యులు స్పష్టం చేశారు..సంకె రవీందర్,ఏబుల్, ప్రభు గుప్తా,దేవేందర్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ నేతలు,వికాస్ మంచ్ సభ్యులంతా ఆమెకు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు





# ఓటు వేసి గెలిపిస్తే రుణపడి ఉంటాను

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** వివేకానంద నగర్ డివిజన్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ పాదయాత్ర చేపట్టి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేసి ప్రజల మద్దతు కోరుతూ ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలు స్వచ్ఛందంగా స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని మద్దతు తెలపడం పట్ల జగదీశ్వర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,పాల్గొని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి జగదీశ్వర్ గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఓటర్లను కోరారు.



# 'మార్పు రావాలి... కాంగ్రెస్ రావాలి'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు మల్ రెడ్డి రాంరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజున తుర్కయంజాల్ లో రోడ్ షో ఉంటుందని తెలిపారు.

ఈ రోడ్‌షోకి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి రోడ్‌షోను విజయవంతం చేయాలని రాంరెడ్డి పిలుపునిచ్చారు. రోడ్‌షోకి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి రాంరెడ్డి పరిశీలించారు. రూట్ మ్యాప్‌ను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్ రెడ్డి యాదిరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మశివకుమార్, సీనియర్ నాయకులు తాటిచెట్టు అశోక్‌గౌడ్, మేకం అంజయ్య, కుంట గోపాల్‌రెడ్డి, గుండా ధన్‌రాజ్, కొత్తకుర్మ కుమార్, గౌని రాముగౌడ్, గుండా నర్సింహ, అనిల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్రావు, వేముల శంకర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సత్య సాయి బాబా జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో భగవాన్ శ్రీ సత్య సాయి మందిర ప్రాంగణంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 98 వ జన్మదినం సందర్భంగా జరిగిన మహా నారాయణ సేవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ట్రస్ట్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# కెసీఆర్ ఫామ్ హౌస్ పాలనను గద్దెదింపాలి

**సినీనటి కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ విజయశాంతి**

**విశాలభారతి,హైదరాబాద్:** నాలుగున్నర లక్షల జీతం తీసుకుంటూ ఫామ్ హౌస్ కి పరిమితమైన సీఎం కేసీఆర్ ను రానున్న ఎన్నికల్లో గద్దెదింపాలని సినీనటి కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ విజయశాంతి ప్రజలకు పిలుపునిచ్చారు.సికింద్రాబాద్, కంటోన్మెంటు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె పలు ప్రాంతాల్లో రోడ్ షో నిర్వహించారు. రెండుసార్లు తెలంగాణ సెంటిమెంటుతో సీఎం అయిన కేసీఆర్ మూడవసారి కూడా అవకాశం ఇవ్వాలని కోరడం హాస్యాస్పదమని ఎద్దేవ చేశారు. ప్రజల చిరకాల స్వప్నమైన రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ గెలిపించి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ప్రజల కోసం ఆరు గ్యారంటీలను ప్రకటించి,బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని ఆమె తెలిపారు.సీఎం కేసీఆర్ కుమార్తె కవిత లిక్కర్ స్కామ్ లో ఎందుకు అరెస్టు చేయలేదని రాములక్క కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సేవ కోసం ముందుకు వచ్చిన స్థానికులు, ఆదం సంతోష్, డాక్టర్ వెన్నెలను గెలిపించి చట్టసభలకు పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు నియోజకవర్గాల్లో ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపిందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వెన్నెల,ఆదం సంతోష్ ఆరోపించారు. అడ్డగుట్ట సమస్యల పుట్టగా మారిందన్నారు తనకి ఓటేస్తే 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తారని హామీ ఇచ్చారు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఆశీర్వదించాలని, హస్తం గుర్తుకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు,మాజీ మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ నేతలు, ఆదాం సుజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# మల్కాజిగిరిలో రౌడీయిజానికి చెక్ పెట్టాలి

**మర్రి రాజశేఖర్ రెడ్డి**

**విశాలభారతి,మల్కాజిగిరి:** మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధి చేసేందుకు టిఆర్ఎస్ పార్టీకి అవకాశం కల్పించాలని అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 139వ డివిజన్ ఈస్ట్ ఆనంద్ ప్రసాద్ పరిధిలో దుర్గా నగర్, దొడ్ల బస్తి ప్రచారం చేసి,ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సీఎం కేసీఆర్ బాధ్యతలు చేపట్టి రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలుపరిచారో,ప్రజలు ఓసారి జ్ఞాపకం చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే సీఎం కేసీఆర్ కి ముచ్చటగా మూడోసారి బాధ్యతల అప్పగించేలాగా గులాబీ పార్టీని గెలిపించాలని కోరారు. మల్కాజ్గిరి లో రౌడీయిజం కు చెక్ పెట్టి శాంతియుతంగా ప్రజలకు సేవ చేసే అభ్యర్థిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉంది అని గుర్తు చేశారు. కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటీ ప్రచారం నిర్విహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు మురుగేష్, చిన్నా యాదవ్, నాగ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు తెరలేపిన బిఆర్ఎస్ నేతలు

- **మైనారిటీ కార్యకర్తలపై దాడులు,ప్రార్థనలకు విఘాతం**
- **కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ**



**విశాలభారతి,సనత్ నగర్:** సనత్ నగర్ నియోజకవర్గంలో అడుగడుగున అవంతరాలు తప్పడం లేదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోట నీలిమ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మసీదులో నమాజ్ చేసేందుకు వచ్చిన మైనారిటీల పట్ల అధికార పార్టీకి చెందిన నేతలు ఏ విధంగా దాడులు చేశారో బెదిరింపులకు పాల్పడ్డారో ఇదే విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేశామని ఆమె వివరించారు. సనత్ నగర్ లో రౌడీయిజం రాజ్యమేలుతోందని, బెదిరింపులతో స్థానికులను భయాందోళనకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 9 ఏళ్ల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న అధికార పార్టీ నేతలు ఈరోజు మైనారిటీల పట్ల ఎందుకు ఇలా వ్యవహరించాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మైనారిటీల పక్షుల కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని హామీ ఇచ్చారు. దాడులను కచ్చితంగా తిప్పికొడతామని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది సనత్ నగర్ లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మొహబత్, అమన్,శాంతి కాంగ్రెస్ పార్టీ నియమాలని ఈ సందర్భంగా వివరించారు.మసీదులో నమాజ్ చేసేందుకు వచ్చిన వారిని నియంత్రించేందుకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రయత్నం చేసి విఫలం కాగా,బెదిరించారని ఆరోపించారు.



# బిఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసం

- **కాంగ్రెస్ గెలిస్తే దళారుల రాజ్యం.**
- **కాంగ్రెస్ ను నమ్మితే కరెంటు వాతలే**
- **ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.**

**షాద్ నగర్,విశాలభారతి:** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని,బిఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసమని షాద్ నగర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండలం వెలిజర్ల, దూసకల్, లింగారెడ్డిగూడ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కు ఓటు వేసి మళ్ళీ పాత రోజులను తెచ్చుకోవద్దన్నారు. కాంగ్రెస్ ను నమ్మితే మనకు కరెంటు వాతలు తప్పవన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి తెలంగాణను దేశానికి దిక్సూచి నిలిపిందన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ కు అండగా ఉండాలన్నారు. ఆశీర్వదించి నన్ను మరోసారి గెలిపించాలన్నారు.



# షాద్ నగర్ లో రేవంత్ సభను విజయవంతం చేయండి

**కేశంపేట జెడ్పీటీసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.**



**షాద్ నగర్,విశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్ నగర్ పట్టణానికి శనివారం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రానున్నారని,పాత జాతీయ రహదారి పక్కన యాగశాల స్థలం వద్ద రేవంత్ రెడ్డి బహిరంగ సభ కోసం భారీ ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కేశంపేట జెడ్పీటీసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# అభివృద్ధి తోనే హ్యాట్రిక్ తథ్యం

**రాం చందర్ ... పద్మరావు గెలుపు కోసం ప్రచారం**



**సికింద్రాబాద్, విశాలభారతి:** పద్మరావు నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చే ప్రజానేత అని బిఆర్ఎస్ సీనియర్ నేత సుంకురాం చందర్ అన్నారు. శుక్రవారం బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలోని డిప్యూటీ స్పీకర్ పద్మరావుకు మద్దత్తుగా ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా అయిన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా గెలిపిస్తాయి అన్నారు.ఎన్నో సంవత్సరాలు ఇక్కడ అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తీర్చిన నేత అన్నారు. అందుబాటులో ఉండటం,ఆదుకోవడం అయినకె సాధ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ కంది.శైలజ,హేమ కిరణ్ గౌడ్, స్థానిక మైనార్టీ నేతలు పాల్గొన్నారు.




# కారు సర్కారు రావాలి...సంక్షేమ పథకాలు అందాలి

**ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద**

**కుత్బుల్లాపూర్ విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ ఇందిరా గాంధీ నగర్, ఎన్టీఆర్ స్టాచు, సుమిత్ర నగర్, గిరి నగర్ టెంపుల్ లేన్, బీజేఆర్ నగర్, రంగారెడ్డి నగర్, ఓం జెండా, రంగారెడ్డి నగర్, పంచశీల కాలనీ, జీ శాన్ బస్తి, దావూద్ బస్తీ, వెంకటరామిరెడ్డి నగర్ చర్చి లైన్, వసతి నవ్య అపార్ట్మెంట్స్, విజయనగర్ కాలనీ, నందానగర్ లలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని బస్తీలలో మౌలిక వసతులు కల్పిస్తూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సంక్షేమాన్ని ఇలాగే కొనసాగించేందుకు మళ్లీ కారు సర్కారే కావాలని, సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే మళ్లీ కేసిఆర్ రే సీఎం కావాలన్నారు. బిఆర్ఎస్ పార్టీని ముచ్చటగా మూడోసారి గెలిపించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, వార్డ్ సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీలవాసులు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# సంజీవరెడ్డి ఇంట్లో ఐటీ అధికారుల తనిఖీలు

- డబ్బు డంప్ ఉందని పిర్యాదు.
- 50 వేలు నగదు మాత్రమే దొరికాయి




**బోడుప్పల్,విశాలభారతి:** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి ఇంట్లో డబ్బు డంప్ ఉందని విశ్వసనీయ సమాచారం మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి, ఐటీ అధికారులు తనికీ నిర్వహించారు. బోడుప్పల్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు హైడ్రామా కొనసాగింది. మంద సంజీవ రెడ్డిని ఇంటి వద్ద నిర్బందించారు. ఐటీ అధికారి కోసం గంటల వ్యవది అందరూ ఎదురు చూసారు. సంజీవ రెడ్డి ఇంటిలో పెద్ద మొత్తంలో డబ్బు ఉందనే పిర్యాదుతో ఐటీ అధికారులు చేరుకుని తనికీలు నిర్వహించి 50 వేలు నగదు,2 లీటర్ ల లిక్కర్ మాత్రమే దొరికాయని తెల్చారు. మాపై కావాలసుకునే కాంగ్రెస్ నాయకులు ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నారని సంజీవ రెడ్డి ఆరోపించారు.




# కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం

- శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సిఐ కాలనీ, మయూరి నగర్ కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని డివిజన్ పరిధిలోని కాలనీ వాసులను కోరారు.కాలనీలలో శుక్రవారం ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన ఉందని,మళ్లీ గాంధీకే మా మద్దతు అంటూ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చే మంగళ హారతులు పదుతున్నారన్నారు.గత తొమ్మిదిన్నరేళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలో సుమారు, రూ.100.కోట్లకు పైగా నిధులు వెచ్చించి డివిజన్ లోని అన్ని కాలనీలలో సౌకర్యవంతమైన రహదారులు,తాగు నీరు, డ్రైనేజీలు,వరద కాలువలు, పార్కులు వంటి ఎన్నో మౌలిక వసతులను కల్పించారని తద్వారా ప్రజలకు ఎంతో సౌలభ్యం లభించిందన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవ చేసే సమర్థత కలిగిన నాయకుడని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడే గాంధీకే, మరోమారు ఓటు వేసి గెలిపించి ఓటుతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,శ్రేయభిలాషులు ,అభిమానులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అహంకారానికి ఓటుతో సమాధానం చెప్పండి

**టీపీసీసీ ప్రధానకార్యదర్శి జ్యోత్స్నా శివ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ ఇంద్రనగర్ కాలనీలో చందు మరియు జాకిర్ అద్వర్యంలో నిర్వహించబడిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివ రెడ్డి పాల్గొన్నారు.. జ్యోత్స్నా శివ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత కచ్చితంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయి.. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఎంతో మేలు జరుగుతుంది అని తెలియజేసారు. బిఆర్ఎస్ అహంకారానికి మీ ఓటుతో సమాధానం ఇవ్వాలని జ్యోత్స్నా శివ రెడ్డి పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో బారి ఎత్తున మహిళలు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ గెలుపు ఖాయం

- మంత్రి తలసాని
- లాస్య గెలుపు కోసం పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం

**విశాలభారతి,కంటోన్మెంట్:** ప్రతిపక్షాల మాయ మాటలకు ప్రజలు ఓటు హక్కుతో బుద్ధి చెపుతారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జోస్యం చెప్పారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనను టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ప్రచార పర్వాన్ని వివరించారు.గులాబీ శ్రేణులంతా మరింత కృషిచేసి లాస్య నందితకు భారీ మెజార్టీ తీసుకురావాలని తలసాని సూచించారు.బిఆర్ఎస్ నాయకురాలు నివేదిత పుట్టినరోజు సందర్భంగా మంత్రి తలసాని ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, సీనియర్ నాయకులు హరి, టిఎన్ శ్రీనివాస్, పనస సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
05
శనివారం, 25 నవంబర్ 2023
హైదరాబాద్







# జీఎంఆర్ ఇలాఖాలో దుమ్ములేపిన ఎన్ఎంఆర్

- పటాన్ చెరు పట్టణంలో హోరెత్తిన బీఎస్పీ ప్రచారం
- నీలిరంగు పార్టీ అభ్యర్థి నీలంకు ప్రజలు బ్రహ్మరథం
- జై 'నీలం మదన్న' నినాదంతో దద్దరిల్లిన పటాన్ చెరు పట్టణం
- పదేండ్లలో ఇదేనా పటాన్ చెరులో అభివృద్ధి
- ప్రజా సమస్యల పట్ల మహిపాల్ రెడ్డికి చిత్తశుద్ధి లేదు
- ఒక్క సారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా
- పటాన్ చెరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్
- ప్రచారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్

**పటాన్ చెరువిశాలభారతి :** ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇలాఖాలో బీఎస్పీ పటాన్ చెరు ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ దుమ్ము లేపారు. శుక్రవారం పటాన్ చెరు పట్టణంలో బీఎస్పీ నిర్వహించిన ఎన్నికల ప్రచారం హోరెత్తింది. నీలిరంగు పార్టీ అభ్యర్థి నీలం మధుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా ఆయనకు స్వాగతం పలికారు. ప్రచారం సందర్భంగా మార్మోగిన జై మదన్న నినాదంతో పటాన్ చెరు పట్టణం దద్దరిల్లింది. నీలిరంగు జెండాలు రేపరెపలాడాయి. ప్రచారంలో రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీల మధు మాట్లాడుతూ పదేండ్ల పాలనలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నామని ప్రజల్ని మభ్యపెడుతున్న ఎమ్మెల్యే తన సొంత పట్టణానికి చేసిన అభివృద్ధి శూన్యమని ధ్వజమెత్తారు. ప్రజల అవకాశం ఇచ్చిన 10 ఏళ్లలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు మాత్రమే వేల కోట్లకు డెవలప్ అయ్యారని ఆరోపించారు. పటాన్ చెరు ప్రజలు మహిపాల్ రెడ్డి పాలనపై, ఆయన కుటుంబం చేసిన అవినీతి అక్రమాలపై ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. డబ్బుందన్న అహంకారంతో ఎన్నికల్లో డబ్బు ఖర్చు పెట్టి గెలవాలని చూస్తున్న మహిపాల్ రెడ్డికి పటాన్ చెరు ప్రజలు గట్టి బుద్ధి చెప్పడానికి సిద్ధమయ్యారని స్పష్టం చేశారు.

**పటాన్ చెరు డివిజన్ ప్రజలంతా తనపై** నమ్మకం ఉంచి ఒకసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బీఎస్పీ పార్టీకి ఓటేసి తన ఎమ్మెల్యేగా గెలిపిస్తే పటాన్ చెరు పట్టణాన్ని తెలంగాణలోనే ఆదర్శ పట్టణంగా అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. పటాన్ చెరు పట్టణంలోని నిరుద్యోగుల కోసం వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి ఉపాధి కల్పనకి కృషి చేస్తానన్నారు. దానికి తోడు మహిళల కోసం ఎమ్మెల్యే నిధుల నుంచి 10 శాతం మహిళా సాధికారిత కోసం ఖర్చు చేసి మహిళలని ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో పని చేస్తానన్నారు. ప్రతి కాలనీలో రోడ్లు, అంతర్గత డ్రైనేజీలను అభివృద్ధి చేయడంతో పాటు పార్కులను అభివృద్ధి చేసి పటాన్ చెరు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజలంతా నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీకి మద్దతు ఇచ్చి ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, కాలనీ వాసులు, యువజన సంఘాలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## భాస్కర్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**31వ వార్డు ఎన్నికల ప్రచారంలో బీఆర్ ఎస్ నేతలు**



**మిర్యాలగూడ విశాలభారతి:** మైనార్టీ ఇతర వర్గాల సంక్షేమం అభి వృద్ధికి పాటు పడుతున్న బీఆర్ ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని 31వ వార్డు బంగారు గడ్డ లో ఆ వార్డు చాంద్ పాషా అధ్వర్యంలో బీఆర్ ఎస్ నేతలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మైనార్టీ లీడర్లు మాట్లాడారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం లో అనేక పథకాలు అమలయ్యాయని వాటి కొనసాగింపు కు మళ్లీ బీఆర్ ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. ప్రతి పక్ష పార్టీలు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది లేదు స్కీం లను అమలు చేసేది లేదన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మైనార్టీ నాయకులు ఎండి హబీబ్, ఖలీల్ ,సాదిక్ బత్తిని సాయి ప్రసాద్ ,మహేష్ సంతోష్ ,రఫీ ,ఇమ్రాన్ , పురం వెంకట్, మౌజం అలీ, నవీన్ ఉన్నారు.

## బోడుప్పల్ బీఆర్ఎస్‌కు బిగ్ షాక్



- రాజీనామా చేసిన కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి
- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో చేరిక.

**బోడుప్పల్,విశాలభారతి:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. నాయకుల మధ్య అంతర్యుద్ధం రాజీనామాల వరకు చేరింది.బీఆర్ఎస్ కు చెందిన కార్పొరేటర్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.కొన్ని రోజులుగా పార్టీకి సంబంధించిన బాధ్యతలను తమకు కాకుండా కార్పొరేషన్‌లో వేరే వాళ్లకు అప్పగించడంపై మనస్థాపనికి గురై బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసామని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్,గుర్రాల వెంకటేష్ యాదవ్,దానగళ్ల యాదగిరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.